# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 20 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


### చిత్తారమ్మ దేవి దయతో ప్రజలంతా

## సంతోషంగా ఉండాలి

### కోలన్ హన్మంత్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజుల రామారం డివిజన్ లో ఆదివారం జరిగిన చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక్కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులతో

మిగతా2లో



### తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలకు


# శాశ్వత పరిష్కారం

### మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

### నగరంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 19 (నినాదం న్యూస్):** నిజామాబాద్ నగరంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా సుమారు 400 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ వెల్లడించారు. నగరంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర డీజీపీ జితేందర్, కలెక్టర్ రాజీవ్ గాంధీతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. బాలికలు, మహిళలకు

మిగతా2లో



### క్రీడల వల్ల సామాజిక

## జీవన నైపుణ్యం

### రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్, ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ల జనవరి19( నినాదం న్యూస్):** క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, జీవన నైపుణ్యాలను సామాజిక నైపుణ్యాలను కలిగి ఉండడానికి తోడ్పడుతాయని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంవత్సరం చైర్మన్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని నాగర్కుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మహేష్ వారి యొక్క తండ్రి జ్ఞాపకార్థం, జంగయ్య పేరు మీదగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌరవ శ్రీ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో

మిగతా2లో



### క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్స్ టీమ్‌కు

## బహుమతులు ప్రధానం

**భీమదేవరపల్లి, జనవరి 19(నినాదం న్యూస్ ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. వారం రోజులుగా


### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితోనే

## అభివృద్ధి సాధ్యం

### తలసాని వెంకట్ రెడ్డి



**మహేశ్వరం, జనవరి 19 (నినాదం న్యూస్):** నిరుపేదల అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ఐకృత ఫౌండేషన్ చైర్మన్ అండ్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని సీనియర్ నాయకులు



**చిత్తారమ్మ దేవి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి**

**(మొదటిపేజీ తరువాయి..)**

కలిసి పూర్ణకుంభ హారతులతో ఘనంగా ఆహ్వానించారు. ఆలయ మర్యాదలతో వారిని ఘనంగా సత్కరించారు. కొలను హనుమంత రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్లు మాట్లాడుతూ చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో , అష్టైశ్వర్యాలతో జీవించాలన్నార అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, చౌడ శ్రీనివాస్ రావు, నాగిళ్ళ శ్రీనివాస్, సిద్దనోల సంజీవరెడ్డి ,పాలకృష్ణ, రాజేందర్ రెడ్డి ,బల్ రెడ్డి అవిజె హన్మంతు ,శ్రీధర్ వర్మ , శ్రీకాంత్,వేణు గౌడ్ నరేందర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్స్ టీమ్‌కు బహుమతులు ప్రధానం

**(మొదటిపేజీ తరువాయి..)**

నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో ముల్కనూర్ సీనియర్స్ టీం గెలుపొందారు. హనుమకొండ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ ఆదివారం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి విజేత జట్టుకు రూ.10,016, రెండవ విజేత జట్టుకు రూ.5016 నగదు, ట్రోఫీ అందించారు. క్రీడలను ప్రోత్సహించేలా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కి రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ, కొత్తకొండ ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కేర్ హాస్పిటల్ నిర్వాహకులు సహకారం అందించినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ శివారెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్, నాయకులు ఎదులాపురం తిరుపతి, పోగుల శ్రీకాంత్, చిట్యాల అనిల్, గుడికందుల రాజు, వల్లెపు మహేందర్, మాడుగుల గోపి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల సామాజిక జీవన నైపుణ్యం



**(మొదటిపేజీ తరువాయి..)**

షాబాద్ జట్టు ప్రథమ బహుమతి, రెండవ బహుమతి నాగర్ కుంట జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉండాసాని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల అనారోగ్యాల బారిన పడకుండా మెరుగుపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి ,కిషోర్ నాయక్, దయాకర్, రఫిక్, రమేష్, వెంకటయ్య, సాయి జలీల్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం

**(మొదటిపేజీ తరువాయి..)**

రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ కేంద్రం గురించి విరివిగా ప్రచారం నిర్వహిస్తూ, మెరుగైన సేవలు అందించాలని, బాధితులకు అండగా నిలుస్తూ వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని హితవు పలికారు. అనంతరం నిజామాబాద్ నగరంలో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ. 380 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులకు, వరద జలాలు నిలువకుండా చేపడుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. గోల్ హనుమాన్ వద్ద నిర్మించిన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, నగర ప్రజలకు ఇది పండుగ వాతావరణం అని హర్షం వెలిబుచ్చారు. వచ్చే యాభై సంవత్సరాల వరకు కూడా పెరిగే జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీరు, పారిశుధ్య సమస్య తలెత్తకుండా సుమారు 400 కోట్ల రూపాయల నిధులతో మంచి నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చే పనులతో పాటు శానిటేషన్ దుస్థితిని దూరం చేసేలా భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ఏడాదిన్నర కాలంలో ఈ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టు ఏజెన్సీలను ఆదేశించారు. తాగునీటి వ్యవస్థను మెరుగుపర్చేందుకే రూ. 217 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. ఇందులో కేంద్రం వాటా 33 శాతం కాగా, రాష్ట్ర ప్రభుత్వం 59.23 శాతం నిధులను వెచ్చిస్తోందని, 14వ ఆర్థిక సంఘం ద్వారా 14.97 శాతం నిధులు మంజూరవగా, స్థానిక నగర పాలక సంస్థ 10 శాతం నిధులు భరిస్తుందని వివరించారు. ఈ నిధులతో అలీసాగర్ వద్ద 25 ఎం.ఎల్.డీ సామర్థ్యంతో కూడిన స్టోరేజ్ ట్యాంకులు నిర్మిస్తున్నారని, ప్రతి రోజు 2.5 కోట్ల లీటర్ల నీటిని శుద్ధి చేసి నగర ప్రజలకు రక్షిత జలాలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న మంచినీటి ట్యాంకులకు అదనంగా ఆయా ప్రాంతాలలో అదనంగా మరో 18 ట్యాంకులను నిర్మిస్తున్నారని అన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న భూగర్భ డ్రైనేజ్ పనులను పూర్తి చేసేందుకు మరో 162 కోట్ల రూపాయలను మంజూరు చేయించామని తెలిపారు. గడిచిన పదేళ్లలో స్తంభించిపోయిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం శరవేగంగా చేపడుతూ, ప్రజలకు మౌలిక వసతులను మెరుగుపర్చే పనులను చేపడుతోందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మబలిదానాలు, త్యాగాలను చూసి చలించిన నాటి యూ.పీ.ఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం కలను సాకారం చేశారని గుర్తు చేస్తూ, స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన ఫలితంగా ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6500 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందని ఆక్షేపించారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. రైతులకు లబ్ది చేకూర్చేందుకు 21 వేల కోట్ల రూపాయల పంట రుణాలను మాఫీ చేశామని, మరో 21 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. ఒక్క నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్లోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం 175 కోట్ల రూపాయలను వెచ్చించనున్నామని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు కూడా ప్రభుతం ఈ నెల 26 నుండి శ్రీకారం చుడుతోందని అన్నారు. కేవలం ఏడాది కాలంలోనే ఇన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన తమ ప్రభుత్వం, రానున్న నాలుగేళ్లలో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు. ప్రజలు వాస్తవాలను గమనించాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు పలువురు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. కాగా, ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని, యోగా, వ్యాయామానికి తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయిస్తూ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని మంత్రి జూపల్లి హితవు పలికారు. అనవసర ఆడంబరాలకు పోయి వేడుకల పేరుతో కష్టార్జితాన్ని వృధా చేసుకోకూడదని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధన అందిస్తున్న ప్రభుత్వ బడులలో పిల్లలను చదివిస్తూ డబ్బులను ఆదా చేసుకోవాలని జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమాల్లో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, జోన్ ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ, నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం






**(మొదటిపేజీ తరువాయి..)**

తలసాని వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం కుప్పగండ్ల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన ఉచిత నీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ అండ్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దాదాపు రూ.3 లక్షలతోమినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి కుప్పగండ్ల గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవెందర్ రెడ్డి కుప్పగండ్ల గ్రామస్తులు గత కొన్ని రోజులుగా తీవ్ర త్రాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని స్పందించారలని తెలిపారు. రాఘవేందర్ రెడ్డి తన సొంత నిధులతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా దాదాపు రూ.3 లక్షలతో నిర్మాణం పూర్తిచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి గ్రామస్తులకు ఉచిత త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారని చెప్పారు.

లక్షలతో నిర్మాణం పూర్తిచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి గ్రామస్తులకు ఉచిత త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారని చెప్పారు. అనంతరం చైర్మన్ అండ్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కుప్పగండ్ల గ్రామంలో పర్యటించడం ఆనందంగా ఉందని, గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. త్రాగు నీరు అనేది ప్రజల ఆరోగ్యాన్ని సంబంధించిన విషయం అని,అలాంటిది మనం త్రాగే నీరు సురక్షితంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని, ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజల ఎవ్వరు కూడా త్రాగునీటి సమస్యలతో ఇబ్బందులు పదొద్దని నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఇంకా ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవలు భవిష్యత్ లో కూడా ఇంకా పెద్ద ఎత్తున అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక నాయకులు మాట్లాడుతూ..కుప్పగండ్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి పదిహేను రోజులలో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి మా సమస్యను తీర్చిన సుంకిరెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పగండ్ల యువ నాయకుడు మొక్తాల రమేష్, దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను సాగర్, రమేష్ యాదవ్, కుమ్మరి రమేష్, ప్రభాకర్ సాగర్, శివరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీధర్, గోరటి జంగయ్య, గణేష్, కృష్ణ, బాలరాజు, మురళీ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# చీటికిమాటికి రద్దు అవుతున్న బస్సు?

**-కోదాడ నుండి నాయకన్ గూడెం బస్సుకు అష్టకష్టాలు**
**-ఇబ్బంది పడుతున్న కళాశాల విద్యార్థులు ప్రయాణికులు ఉద్యోగులు**
**-మూడు రోజులపాటు బస్సు రాదని చెబుతున్న అధికారులు...?**
**-ప్రయాణికులతో చెలగాటమాడుతున్న ఆర్టీసీ అధికారులు..?**




**కోదాడ/మోతే, జనవరి 19 (నినాదం న్యూస్):** కరోనా కన్నా ముందు కోదాడ నుండి నాయకున్ గూడెంకి రోజుకు ఆరు ట్రిప్పులు నడిచిన బస్సు కరోనా కారణంగా బస్సు సర్వీసు రద్దు చేశారు. సుమారు మూడు సంవత్సరాల పోరాటం తర్వాత ఇటీవల జూలై నెల నుండి కోదాడ నుండి నాయకనగూడెంకు బస్సు సర్వీసు పునరుద్ధరించారు. అది ఒక ట్రిప్పు మాత్రమే కాగా ఇటీవల ఆర్టీసీ అధికారులు ఆ ఒక్క ట్రిప్పు బస్సును కూడా చీటికిమాటికి రద్దు చేస్తూ ప్రయాణికులకు విద్యార్థులకు ఉద్యోగులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ముఖ్యమంత్రి సమావేశాలకు ,పెళ్లిళ్లకు తో పాటు డ్రైవర్ లేదని ఒకరోజు బస్సు అందుబాటులో లేదని ,ఒక రోజు ఇలా చీటికిమాటికి బస్సు సర్వీసు రద్దు చేస్తున్నారు .కోదాడ నుండి నాయకన్ గూడెం వరకు సుమారు 15 గ్రామాలకు పైగా ప్రజలు ఈ బస్సు సర్వీసు తో లబ్ధి పొందుతున్నారు. మారుమూల గ్రామాల నుండి ఖమ్మం కు వెళ్లేందుకు విద్యార్థులు ఈ బస్సు పైనే ఆధారపడి ఉన్నారు. ఖమ్మం వైద్యశాలకు వెళ్లే వారు ఈ బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకుంటున్నారు. దీనితోపాటు ఆ రూట్ లో ఉన్న పాఠశాలల్లో కార్యాలయాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు బస్సు సదుపాయం ఉపయోగించుకుంటున్నారు. కాగా ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును మూడు రోజులపాటు రద్దు చేస్తున్నట్లు ఆదివారం ప్రయాణికులతో చెప్పారు కారణం లేకుండా బస్సులను రద్దు చేయడం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు .సింగిల్ ట్రిప్ నడిచే రూట్లలో బస్సులు రద్దు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు .ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సమస్యను దృష్టి లోఉంచుకొని బస్సును పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# బస్టాండ్‌లో.. పార్కింగ్ కష్టాలు





**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 19 (నినాదం న్యూస్):** మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ లో వాహనాల పార్కింగ్ కష్టాలు వెంటాడుతున్నాయి. జిల్లా కేంద్రం కావడంతో ప్రతినిత్యం వేల సంఖ్యలో వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఏదైనా పనిపై ఊర్లకు వచ్చి వెళ్లేవారు, విధులకు బస్సులకు వెళ్లేవారు ప్రతినిత్యం దాదాపు వేలమంది ప్రయాణికులు మంచిర్యాల బస్టాండ్ ఆవరణలోని పార్కింగ్ స్టాండ్ లో నిలిపి వెళ్తుంటారు. ఇందుకోసం గతంలో బస్టాండ్ ఆవరణలో పార్కింగ్ స్టాండ్ సదుపాయం ఉండేది. వాన దారులు స్టాండ్ లో రుసుము చెల్లించి రాకపోకలు సాగించేవారు. టెండర్ యజమాని కాలపరిమితి ముగీయడంతో పార్కింగ్ స్టాండ్ మూసేశాడు. అప్పటి నుంచి బస్టాండ్ లో పార్కింగ్ సదుపాయం లేక ద్విచక్ర వాహనదారులు వారి వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయడం జరుగుతుంది. నెలలు గడుస్తున్న ఆర్టీసీ యజమాన్యం పార్కింగ్ స్టాండ్ సదుపాయం ఏర్పాటు చేయకపోవడం వాహనాలు ఎ క్కడ నిలుపాలో తెలియని పరిస్థితి నెలకొంది.

**భయం భయంగా పార్కింగ్..**

జిల్లా కేంద్రం నుంచి దూర ప్రాంతాలకు నిత్యం వెళ్లే వాహనదారులు పార్కింగ్ సదుపాయం లేకున్న పాత స్టాండ్ లోనే నిలిపి వెళు ‿న్నారు. అక్కడ వాహనాలకు ఎలాంటి రక్షణ లేదు. అయినప్పటికీ భయం భయంగా అక్కడే నిలిపి రాకపోకలు సాగిస్తున్నారు. వాహనాలు దొంగతనం జరిగితే తమ పరిస్థితి ఏంటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. కొందరు రైల్వే స్టేషన్లో ఉన్న పార్కింగ్ స్టాండ్ లో వాహనాలు నిలుపుతున్నారు. అక్కడ వాహనదారులు పార్కింగ్ చేసిన అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ రావడానికి సమయం వృధా అవుతుంది. ఎక్కువ శాతం ఉద్యోగస్తులు ఉండడంతో చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కింగ్ స్టాండ్ వినియోగంలోకి తీసుకురావాలని వాహనదారులు కోరుతున్నారు.

# మరమ్మతులకు నోచుకోని ఎర్రచల్కకుంట

**చింతపల్లి, జనవరి 19 (నినాదం న్యూస్) :** మండలంలోని రాయిని గూడెం గ్రామంలో ఉన్న ఎర్ర చల్కకుంట మరమ్మతులకు నోచుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకునే దుస్థితి ఏర్పడిందని గ్రామ రైతులు వాపోతున్నారు. రాయనిగూడెం గ్రామంలో గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం కింద ఎర్ర చల్కకుంట నిర్మాణం చేపట్టింది. అయితే కుంటలో పూడికతీతలు సక్రమంగా తీయకపోవడంతో కుంట పూర్తిగా పూడికతో నిండిపోయింది. దాంతోపాటు సోలింగ్ రాతి కట్టడం సక్రమంగా లేక కుంట రాను రాను శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం లేకపోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. అదేవిధంగా అలుగుల



నిర్మాణం ఎత్తుగా లేకపోవడంతో కుంటలోకి చేరిన నీరు పూర్తిగా బయటికి వెళ్లిపోవడం జరుగుతుంది. దాంతో కుంటలో నీరు లేక సమీప వ్యవసాయ బోరు బావులు, గ్రామంలో ఉన్న బోరుబావుల నీటిమట్టం తగ్గుతున్నట్లు తెలుస్తోంది. కుంట మరమత్తులు చేపట్టి సోలింగు రాయి నిర్మాణం ఏర్పాటు చేయడంతో పాటు, అలుగుల ఎత్తు పెంచి, కట్ట పై భాగాన వాహనాలు, ఎడ్ల బండ్లు వెళ్లే విధంగా కట్ట వెడల్పును పెంచినట్లయితే కుంటలో చేపల పెంపకం కూడా చేపట్టవచ్చని గ్రామ ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేశారు. ఏది ఏమైనా గ్రామంలో ఉన్న బోరు బావులలో నీటిమట్టం పెంచడానికి , కుంటలో కుంటలో నీరు నిలవడానికి కుంట మరమత్తులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కుంట మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ ఇటీవల స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు వినతిపత్రాన్ని అందజేసినట్లు ఏర్పుల నరసింహ తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత

**-జనసేన పార్టీ తరపున రూ.5000 అందజేసిన సభ్యులు**



**కోదాడ/అనంతగిరి, జనవరి 19 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన వద్దబోయిన గోపి మెడిసిన్ ఇన్ఫెక్షన్కు తో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆస్పత్రికి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కోరగా మానవత్వంతో గొండ్రియల గ్రామ జనసేన పార్టీ ముందుకు వచ్చి బాధ్యతలకు అండగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోట నవీన్, జిల్లా యువజన విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగు కిషోర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు యండ్రాతి గోపి, కెమెరా ఉపేందర్, నాగరాజు, సందీప్, ధనరాజ్ పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కోదాడ/రూరల్ జనవరి 19 (నినాదం న్యూస్):** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బట్టు కొండల్ ట్రాక్టర్ తో వ్యవసాయ పనులు చేస్తుండగా ఐబీపీ కారణంగా హఠాత్తుగా అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో మరణించారు. ఇంటి యజమానిని కోల్పోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఉండటంతో తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వర రావు, నల్లగొండ జిల్లా పార్లమెంటరీ పార్టీ నాయకులు కొల్లు నరసయ్య, చిలుకూరు మండల టిడిపి అధ్యక్షులు గురవయ్య శనివారం గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువత నాయకులు ఏటుకూరి సురేష్ గ్రామస్తులు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 19, (నినాదం న్యూస్),** జైపూర్ మండలంలో ఆదివారం వీవీ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బ్యాట్ పట్టుకొని యువకులతో కాసేపు క్రికెట్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలని పేర్కొన్నారు.

# క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 19(నినాదం న్యూస్):** యువత క్రీడలతో పాటు చదువులో రాణించాలని ఎమ్మెల్సీ దండే విట్టల్ అన్నారు. శనివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం మారుమూల ప్రాంతం కమ్మర్గాం లో ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.



కమ్మర్గాం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను యువకులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా, అతి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బెజ్జూరు నుండి కమ్మర్గాం వరకు బస్ నడిచేలా రోడ్ సౌకర్యం చేసినందుకు గ్రామస్తులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన మొర్లిగూడ జట్టుకు మొదటి బహుమతిగా 15వేల రూపాయలు, సీల్డు, రెండవ బహుమతిగా కామ్మర్గాం జట్టుకు పదివేల రూపాయలు మరియు సీల్డు ఎమ్మెల్సీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ సిడం గణపతి, మాజీ జడ్పీటీసీ సభ్యులు సముద్రాల సరిత రాజన్న, టిపిసిసి సభ్యులు అర్షద్ హుస్సేన్, రాచకొండ కృష్ణ, కమ్మర్గాం మాజీ సర్పంచ్ మధునయ్య, ఆత్రం బాపు, చంద్రమౌళి, శంకర్ గౌడ్, ఇల్యాస్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలే

**- పనులను అధికారులు పర్యవేక్షణ చేయాలి**

**- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ మరమ్మతు పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు.



వెంకటాపూర్ మండలం లక్ష్మీ దేవిపేట గ్రామంలో రూ.2 కోట్ల 86 లక్షల వ్యయంతో చేపట్టిన మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు ఏళ్ల క్రితం అకాల వర్షాలతో మారేడు గుండ చెరువు కట్ట పూర్తిగా తెగి ప్రాణనష్టంతో పాటు పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని ఆమె తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. వర్షకాలం లోపు చెరువును రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అలసత్వం వహిస్తే సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. కలెక్టర్ దివాకర టిఎస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ ఉన్నారు.

# మానుకోట పాదయాత్రకు తరలిన ఉద్యమకారులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు టియూఎఫ్ ఫోరం తలపెట్టిన చలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ పాదయాత్ర కార్యక్రమానికి ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి తెలంగాణ ఉద్యమ కారులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న వైయస్ జగన్ తలపెట్టిన ఓదార్పు యాత్ర కోసం మానుకోటకు వచ్చిన జగన్ ను తెలంగాణవాదులు అడ్డుకునే ప్రయత్నం చేయగా



కాల్పులు జరపడంతో తెలంగాణవాదులు రాళ్ళ దాడి చేసి ప్రతిఘటించిన పోరాట పటిమను చైతన్యాన్ని ఉద్యమకారుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నేటి సమాజ దృష్టికి తెస్తూ మానుకోట రాళ్ళను ముద్దాడాలనే రాష్ట్ర కమిటీ పిలుపుతో తరలివెళ్లినట్లు ఉద్యమకారులు తెలిపారు. ఉద్యమ కారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు త్వరగా నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి అయ్యుబోద్దిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మల్హార్‌రావు మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, ఉద్యమకారులు ఆకుల సదానందం, ఎండి అక్రమోద్దిన్, హుస్సేన్ మీయా, బోనగిరి చిన్నన్న, రాష్ట్ర నాయకురాలు దుబాసి పార్వతి, నాయకురాళ్లు బొమ్మ రాజేశ్వరి, శారద, జంబోజు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలకు.. ఇక సెలవు

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 19, (నినాదం న్యూస్):** మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల పాలకవర్గం పదవీకాలం ఈ నెల 26న ముగియనుంది. దీంతో ఆదివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు వారిని



శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో మున్సిపాలిటీలను ఏడాదిలో అభివృద్ధి చేశానని పేర్కొన్నారు.

# 20న ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 19(నినాదం న్యూస్) :** జిల్లాలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా అధికారులు సర్వే ప్రక్రియలో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈనెల 20న జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## స్మశాన వాటికకు ఉచితంగా మట్టి తరలింపులి

**నూతనకల్ జనవరి 19(నినాదం న్యూస్):** నూతనకల్ మండల కేంద్రానికి గౌడ సంఘం స్మశాన వాటికకు 150 ట్రిప్పుల మొరంను తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి సహకారంతో గౌడ



సంఘం స్మశాన వాటికకు తరలించడం పట్ల గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బూడిద మల్లయ్య, యాదగిరి ,సాగర్ ,శ్రీ రాములు, లింగయ్య, భిక్షం, సైదులు, వెంకటేష్ ,భూపతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు

**-ఘనంగా హజరత్ ఖజా గరీబ్ నవాజ్ ఉరుసు**

**-టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి**



**కోదాడ,జనవరి 19(నినాదం న్యూస్):** ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల ప్రసిద్ధిగాంచిన హజరత్ ఖజా గరీబ్ నవాజ్ ఉరుసు 75వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల నడుమ అన్ని పార్టీలకు చెందిన నాయకులు గంధమును శిరసున ధరించి మేళతాళాలతో ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని ఇటువంటి ఉత్సవాలు ప్రజల్లో ఐకమత్యాన్ని చాటి చెపుతాయని అన్నారు. హజరత్ ఖజా గరీబ్ నవాజ్ దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుసు నిర్వాహకులు షేక్. భాజన్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు షాబుద్దీన్, కర్రీ. సుబ్బారావు,డేగ. శ్రీధర్, సిపిఎం నాయకులు ముత్యాలు,ఎమ్మెర్పీ నాయకులు ఏపూరి రాజు, దర్గా ముజావర్ కాజా, బచ్చు అశోక్, అలీ భాయ్, బాగ్దాద్ పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 19, (నినాదం న్యూస్ ):** మంచిర్యాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం గెజిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు జిల్లా కేంద్రంలో ఆదివారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ కు ప్రభుత్వం నుంచి అధిక నిధులు రప్పించి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకం

**-టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

**-మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి**



హైదరాబాద్ జనవరి 19 (నినాదం న్యూస్ ) : సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకం అని మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి అన్నారు.టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి,సభ అధ్యక్షులు కోలేటి దామోదర్,సినీ నటులు నరేష్, పవిత్ర, జయసుధ, శివబాలాజీ లు ఆవిష్కరించారు.అందాల నటుడు శోభన్ బాబు 89వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలుగు భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి,సిల్ వెల్ కార్పొరేషన్-శృతిలయ ఫౌండేషన్ వారు హైదరాబాద్ రవీంద్రభారతిలో సినీ స్వరాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శోభన్ బాబు 69 సినీ స్వరాలను నటుడు నరేష్ కు బహుకరించారు.అదేవిధంగా డాక్టర్ తనుగుల జితేందర్ రావు నీ శాలువా,మేమంటతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి వై జే ఎఫ్ యూనిట్ ద్వారా డాక్టర్ తనుగుల జితేందర్ రావు తన సేవలను కొనసాగించడం అభినందనీయం అని అన్నారు.జర్నలిజం అనేది ఒక పవిత్రమైన వృత్తి అని , సమాజం పట్ల బాధ్యత గల వారిని గుర్తించి గౌరవించడం గొప్ప విషయమన్నారు.ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది మీడియానేనన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహ రావు,సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ రఫీ, శోభన్ బాబు అఖిలభారత సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ బాబు,శృతిలయ చైర్మన్ బక్క భీమ్ రెడ్డి,శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని,ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు,శోభన్ బాబు సేవాసమితి సేవాకర్తలు, ప్రముఖ గాయనీగాయకులు పాల్గొన్నారు.

# యాదాద్రి బూట్ క్యాంపులో పాల్గొన్న వెస్టీజ్ బృందం

**-వెస్టీజ్ తో ఆరోగ్యం ఆర్థిక లాభాలు**

**-యుసిడి కె.వెంకట్రాములు**



**కొడంగల్ నినాదం :** వెస్టీజ్ టీం లీడర్లకు యాదాద్రి జిల్లా లో నిర్వహించిన రెండురోజుల బూట్ క్యాంపు లో కొడంగల్ తాండూరు ప్రాంతాలకు చెందిన వెస్టీజ్ సభ్యులతో యుసిడి కె.వెంకట్రాములు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వెస్టీజ్ కంపనీ అసోసియేట్ మేనేజర్ ఎక్సిక్యూటివ్ నందకిషోర్, పివి రెడ్డి, సైదులు చాలా చక్కటి విషయాలు నేర్పినట్లు ఆయన తెలిపారు. ఈరెండు రోజుల బూట్ క్యాంపు తనతో పాటు అనేకమంది టీం లీడర్లకు, టీం సభ్యులకు వెస్టీజ్ లో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ,నిలదొక్కుకోడానికి ఎంతో ఉపయోగపడుతుందనీ ఆయన అన్నారు. వెస్టీజ్ ప్రొడక్టు వాడకం వల్ల ఆరోగ్యం గా,ధృడంగా జీవిస్తామనీ,ప్రొడక్టు వాడకం వల్ల ఆర్థిక లాభాలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. వెస్టీజ్ లో హెూంకేర్,హెల్త్ కేర్, బ్యూటీకేర్, అగ్రికల్చర్ కి సంబంధించిన అనేక రకాల ప్రొడక్టు లు అందుబాటులో ఉంటాయని,కొడంగల్ తాండూరు,లాల్ పహాడ్, వికారాబాద్, షాద్ నగర్ ప్రాంతాల్లో తన డౌన్ లైన్లో ఎంతోమంది వెస్టీజ్ ప్రొడక్టు వాడుతూ ఆరోగ్యం, ఆర్థికం తోపాటు వ్యవసాయ లాభాలు కూడా పొందుతున్నారనీ ఆయన అన్నారు.ఉద్యోగం ఉపాధి,వ్యాపారం కొనసాగిస్తూ అదనపు ఆదాయం ఆశించేవారికి వెస్టీజ్ చాలా ఉపయోగకరంగా ఉంటుందనీ, పేదరిక నిర్మూలన దిశగా వెస్టీజ్ అడుగులు వేస్తుందనీ,ఇప్పటికే చాలా మంది వెస్టీజ్ లోపనిచేస్తూ లక్షలాది రూపాయల ఆర్థికం సంపాదిస్తున్నట్లు ఆయన అన్నారు ఈకార్యక్రమంలో క్రౌన్ డైరెక్టర్ బాలకృష్ణ, స్టార్ డైరెక్టర్ బుచ్చయ్య, గోల్డ్ డైరెక్టర్ గోపాల్, నరసింహ, సిల్వర్ డైరెక్టర్ ప్రభాకర్, బ్రాంచ్ డైరెక్టర్లు మల్లేశం (కొడంగల్ స్టోర్ ఇన్చార్జీ), అమృత, సువర్ణ, వెంకటయ్య, ప్రకాష్, దేవేందర్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు సామాజిక రంగాలలో వ్యక్తిగత అభివృద్ధికి దోహదం



**చేవెళ్ల జనవరి19(నినాదం న్యూస్):-** క్రీడలు వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడతాయి. క్రీడల వల్ల విద్యార్థులకు నాయకత్వం, నైపుణ్యత మెరుగుపడతాయని,గొల్లపల్లి మాజీ సర్పంచ్ కందికొండ లక్ష్మణ్ గౌడ్ మాజీ సర్పంచ్ లొంక శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కందికొండ సత్యంగౌడ్ అన్నారు. చేవెళ్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ టోర్నమెంట్ ను మాజీ సర్పంచ్ కందికొండ లక్ష్మణ్ గౌడ్, మాజి సర్పంచ్ లొంకా శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి కందికొండ సత్యం గౌడ్, పాల్గొని స్థానికేతనంతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడంతోపాటు సామాజిక రంగాల్లో వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడతాయని గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్ అన్నారు. గొల్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ వీక్షించిన మాట్లాడారు. క్రీడలు ఆరోగ్యకరమైన జీవితానికి పునాది వేస్తాయని, శరీరానికి వ్యాయామం లభిస్తుందని చెప్పారు. నేటి తరం యువత కచ్చితంగా తమకు ఇష్టమైన క్రీడారంగంపై ఆసక్తి పెంచుకోవాలని, ఆటలు శరీర దృఢత్వం, సహన శక్తిని పెంచుతాయని చెప్పారు. ముఖ్యంగా మనలో ఉండే రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు ఒత్తిడి, డిప్రెషన్ ను తగ్గిస్తాయని చెప్పారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను చెబుతున్నారని, చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని చెప్పారు. టోర్నమెంట్ లో విజయం పొందిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికీ మొదటి విజేత కొత్తపల్లి టీమ్ కు సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్ రూ.12 వేల రూపాయలు అందజేశారు. రెండవ బహుమతి కుదుబుద్దిన్ టీమ్ కు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ 6 వేల రూపాయల నగదును అందించారు.మాజీ ఎంపిటిసి సత్యం గౌడ్ ట్రోఫీ ని అందజేశారు.ఈ కార్యక్రమంలో క్రమ నాయకులు గ్రామ పెద్దలు ఇరుజట్ల యువకులు వార్డ్ మెంబర్లు శ్రీకాంత్ రాజు గౌడ్ గోపాల్, గ్రామంలోని యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుసుమ హరినాధ ఉత్సవాల్లో ముల్కనూరు వాసులు



**భీమదేవరపల్లి జనవరి 19 (నినాదం న్యూస్):** కుసుమ హరినాధ ఆనంద మెల ఉత్సవాలు హైదరాబాద్ నల్లకుంట హరినాథ సంస్థ వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరుగుతున్నాయి. ఈ ఉత్సవంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ కు చెందిన సాంబమూర్తి ఆలయ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మూడు రోజులపాటు జరిగే ఈ ఆనంద మేలు ఉత్సవాలలో భజన సంకీర్తన ఏక నామం కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నల్లకుంట అధ్యక్షులు తోట కరం చెంద్, ఉపాధ్యక్షులు మంగళంపల్లినరసింహమూర్తి,ముల్కనూర్ సాంబమూర్తి ఆలయ భజన మండలి సభ్యులలోతెలుగు ఉపన్యాసకులు శ్రీధర్ల కుమారస్వామి, చీదురాల అనిల్, బొల్లంపల్లి కొమురయ్య, మాచర్ల రాజు తాటిపల్లి రమేష్, మండ కేదారి, బేరి చెన్నకేశవులు, శ్రీధర్ల రామయ్య, పాండ్యాల మొగిలి, బీరువెల్లి నరసయ్య, బీరువల్లి సుధాకర్, బీరువెల్లి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో నలుగురు యువకులు..?

**భీమదేవరపల్లి జనవరి 19 (నినాదం న్యూస్):** గంజాయి సేవిస్తున్న నలుగురు వ్యక్తులను వంగర పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు వ్యక్తులు గంజాయి సేవించే హుక్కా తో పట్టుబడినట్లు తెలుస్తోంది. దీంతో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. వారి నుండి కొంత గంజాయి లభించడంతో మరింత లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు రేపు మీడియాతో తెలిపే అవకాశం ఉంది

## వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలన పక్కగా చేయాలి

**అదనపు కలెక్టర్ లింగ్య నాయక్**



**కొడంగల్ నినాదం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కానీ భూముల పరిశీలనను పక్కగా చేయాలని అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ అన్నారు,ఆదివారం కోడంగల్ లోని మండల తహసిల్దార్ విజయ్ కుమార్ తో కలిసి వ్యవసాయ, రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలన ను తనిఖీ చేశారు, వ్యవసాయేతర భూములైన నాలా లేఅవుట్లు, ఇండ్లు, రాళ్లు రప్పలు, కొండలు, గుట్టలు ఉన్న భూములు తదితర భూముల వివరాలను పరిశీలించారు, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఈ బాధ్యత మండల స్థాయి వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారుల పై ఆధారపడి ఉందని అన్నారు, వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలను పక్కాగా జాబితా రూపొందించాలని ఆదేశించారు.

### ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి

# మౌలిక బొల్లినాడికి ఆత్మీయ సత్కారం





**కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం న్యూస్):** ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారుని యునెస్కో అంతర్జాతీయ నృత్యం మండలి సభ్యురాలు మౌలిక బొల్లినాడి ని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భారత ప్రజాతంత్ర యువజన సమైక్య( డి వై ఎఫ్ ఐ) ల ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ సన్మాన గ్రహీత మౌలిక బొల్లినాడి హైదరాబాదులో సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగి కలలపై మక్కువ పెంచుకున్నారు. తెలుగు కుటుంబం నుండి వచ్చిన ఆమె శాస్త్రీయ సంగీతం వింటూ పెరిగారు. శ్రీ పసుమర్తి వెంకటేశ్వర శర్మ, చంద్రశేఖర్ రాపర్ల గారి శిష్యురాలుగా ఎదిగిన ఈ యువ నర్తకి భారత దేశంలోనే కాకుండా, యూఎస్ఏ అంతట అనేక వేదికలపై ప్రదర్శనలు ఇస్తూ ఆమె ప్రతిభను చాటుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని నృత్య రూపాలకు అధికారిక గొడుగు అయిన యునెస్కో అంతర్జాతీయ నృత్య మండలిలో సభ్యురాలిగా ఎదిగినందుకు మనమెంతో గర్వపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత కూచిపూడి నృత్య కళాకారుని మౌలిక బొల్లినాడి మాట్లాడుతూ నాకు మూడు సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు మా అమ్మ నా నృత్య నైపుణ్యాలను గుర్తించి మన దేశ సంస్కృతి సాంప్రదాయాల పట్ల అపారమైన గౌరవంతో నన్ను కూచిపూడి నృత్య సాధన చేసేలా ప్రోత్సహించారు. నేను చాలా చిన్న వయసులోనే ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించాను. చిన్ననాటి నుండి నేను చదువుతోపాటు కూచిపూడి నృత్యం పై మక్కువ పెంచుకున్నాను. చదువుతోపాటు కలలు కూడా అభ్యసించమని మా అమ్మ నన్ను ఎంతగానో ప్రోత్సహించేది. కలలు నేర్చుకోవడం జీవితంలో గౌరవం సంస్కృతి, స్వచ్ఛతను నేర్పుతుందని ఆమె నమ్మింది. నా గురువు శ్రీ పసుమర్తి వెంకటేశ్వర శర్మ, చంద్రశేఖర్ రాపర్ల గారు కూడా నాకు మార్గదర్శకత్వం చేశారు. కూచిపూడిలో 8 సంవత్సరాలకు పైగా శిక్షణ పొందిన తర్వాత నేను ఇంజనీరింగ్ చదివేటప్పుడు పిల్లలకు నృత్య తరగతులు నేర్పడం ప్రారంభించాను. నా బోధన లోనే నేను కళారూపం యొక్క లోతును అర్థం చేసుకున్నాను, శిక్షణలో నా భంగిమలను సరి చేసుకోవడానికి నా డాన్స్ క్లాస్మేట్స్ నాకు సహాయం చేశారు. ఐఐటి హైదరాబాదు యొక్క క్లాసికల్ సోలో నృత్యాంజలి పోటీలు 2017లో పాల్గొనడం, గీతా గణేషన్ మేడం అందించిన రన్నర్ ఆఫ్ అవార్డును గెలుచుకోవడం భారత దేశంలో నేను చెప్పుకోదగ్గ విజయం అన్నారు. నేను గ్రాడియేషన్ పూర్తిచేసిన తరువాత మాస్టర్ డిగ్రీని అభ్యసించడానికి యూఎస్ఏ కి వెళ్లాను. డాన్స్ వైపు నా అంతర్జాతీయ ప్రయాణం అప్పుడే ప్రారంభమైంది. నా ప్రయాణాన్ని కొనసాగిస్తూ నాకు డాన్స్ కొనసాగించడం అంత తేలికైన మార్గం కాదు. ప్రత్యేకించి మనం వేరే దేశం వెళ్లినప్పుడు యూఎస్ఏ లో మనల్ని మనం గుర్తింపు పొందుతూ ప్రదర్శనలు చేయడానికి అపారమైన కృషి చేయవలసిన అవసరం కావాలి. ఆ కృషికి తోడ్పాటుగా నా గురువుగారి సహకారంతో నేను డెన్వర్లోని లయ డాన్స్ అకాడమీలో చేరి కూచిపూడిని కొనసాగించాను. నేను డెన్విన‌ర్, వివిధ ఫ్లాట్ ఫామ్ లలో అకాడమీ ద్వారా ప్రదర్శనలు ఇవ్వడం ప్రారం భించాను. నేను భవిష్యత్తులో నా సొంత డ్యాన్స్ అకాడమీ ని ప్రారంభించి పేద మధ్య తరగతి పిల్లలకు కూచిపూడిని నేర్పించడం ద్వారా ఈ కళారూపం యొక్క వారసత్వాన్ని కొనసాగించాలను కుంటు న్నాను. మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన తీసుకురావాలనుకునే పిల్లల కోసం ఒక వేదిక ఏర్పాటు చేయాలనుకుంటున్నాను. నేను ఐడీసీలో భాగం కావడానికి ఆమోదం పొందుతానని అనుకోలేదు. కౌన్సిల్లో పాల్గొనడానికి మీరు ప్రసిద్ధి చెందిన వారి నుండి రికమండేషన్ కలిగి ఉండాలనీ చాలామంది చెప్పారు. అయినా నేను సొంతంగా చేయగలను అని దృఢంగా నిర్ణయించుకున్నా. నా డాన్స్ ప్రోగ్రాములు ప్రదర్శించడం ద్వారా ఐడీసీకి దరఖాస్తు చేశాను, సమీక్ష ప్రక్రియ తర్వాత వారు నాకు ఆమోదం అందించారు. నా 27వ పుట్టినరోజున ఐడిసి సభ్యత్వాన్ని పొందాను అని పేర్కొన్నారు. ఇది నా జీవితంలో నాకు ఉత్తమ పుట్టినరోజు బహుమతి గా నేను చాలా సంతోషపడ్డాను. ప్రపంచ స్థాయిలో మనల్ని, మన నృత్యాన్ని నిరూపించుకోవడానికి ఉపయోగపడిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సిఐటియు, డివైఎఫ్ఐ మహిళా సంఘం వాళ్లందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆది నాగరాజు, భాష శ్రీనివాస్, సైదులు తిమ్మప్ప, స్నేహసింగ్, పాల్గొన్నారు

# డయాబెటిస్ ప్రారంభ లక్షణాలు ఇవే.. జాగ్రత్త!

ప్రస్తుత సమాజంలో డయాబెటిస్ మనల్ని పట్టిపీడిస్తున్న మహమ్మారిలా తయారైంది. రోజు రోజుకి డయాబెటిస్ బాధితులు పెరుగుతూనే ఉన్నారు. మధుమేహం ఒక సైలెంట్ కిల్లర్ లా మనిషి ప్రాణాలను హరిస్తుంది. కాబట్టి పొరపాటున కూడా మధుమేహం లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. అయితే అసలు మధుమేహం వచ్చింది అని ఎలా తెలుస్తుంది. డయాబెటిస్ యొక్క ప్రారంభ లక్షణాలు ఎలా ఉంటాయి అనేది తెలుసుకుంటే డయాబెటిస్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించడానికి వీలుంటుంది. డయాబెటిస్ బాధితులకు కనిపించే లక్షణాలు ఇక డయాబెటిస్ ప్రారంభ లక్షణాలను చూసినట్లయితే డయాబెటిస్ వచ్చిన వారికి విపరీతమైన దాహంగా ఉంటుంది. శరీరం నీటి కొరతను అధిగమించటానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలోనే డయాబెటిస్ బాధితులు ఎక్కువ నీళ్లను తాగడానికి ఆసక్తి చూపిస్తారు. డయాబెటిస్ వచ్చిన వారికి తరచుగా మూత్ర విసర్జన జరుగుతుంది. దీనివల్ల శరీరంలో కోల్పోయిన నీటిని తిరిగి పొందడం కోసం డయాబెటిస్ బాధితులు ఎక్కువగా



నీటిని తాగుతూ ఉంటారు. ఈ లక్షణాలుంటే జాగ్రత్త రక్తంలో చక్కెర అధిక స్థాయిలో ఉంటే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారు. ఇది డయాబెటిస్ బాధితులలో ప్రధాన లక్షణాలలో ఒకటి. ఇక రాత్రిపూట మూత్ర విసర్జన కారణంగా తరచుగా లేవవలసి వస్తుంది. దీనివల్ల నిద్ర భంగం కలుగుతుంది. ఇక్కడ డయాబెటిస్ బాధితులకు శరీరం బలహీనంగా అనిపిస్తుంది. అధికంగా అలసటగా ఉంటుంది. ఎక్కువగా మత్తుగా, నిద్ర వచ్చినట్టుగా అనిపిస్తుంది. బరువు తగ్గుతున్నారా... అయితే అలెర్ట్ ఇక్కడ డయాబెటిస్ బాధితులు ఆహారంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయకపోయినా కూడా భారీగా బరువు తగ్గడం జరిగితే డయాబెటిస్ గా గుర్తించి చికిత్స తీసుకోవాలి. చక్కెర స్థాయిలలో హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు కళ్ళల్లోని ద్రవస్థాయిలో కూడా మార్పులు కనిపిస్తాయి. దీనివల్ల అస్పష్టమైన దృష్టి సమస్య వస్తుంది. ఇలా కంటి సమస్యలు వస్తే కూడా డయాబెటిస్ ప్రారంభ లక్షణాలుగా గుర్తించాలి. డయాబెటిస్ తో ఈ సమస్యలు అంతేకాదు డయాబెటిస్ బాధితులకు విపరీతమైన ఆకలి అవుతుంది. చర్మం పొడిబారినట్టు ఉంటుంది. కాళ్లు, చేతులు మొద్దుబారినట్టు స్పర్శను కోల్పోయినట్టు అప్పుడప్పుడు అనిపిస్తుంది. ఇక్కడ డయాబెటిస్ బాధితులకు ఏవైనా గాయాలు అయితే అవి త్వరగా మానవు. డయాబెటిస్ సైలెంట్ గా మనుషుల ప్రాణాలను తీస్తుంది. కాబట్టి డయాబెటిస్ బాధితులు ఏ చిన్న అనారోగ్యం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ కు చూపించుకోవాలి. లేదంటే ఇబ్బంది పడవలసి వస్తుంది.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చేవెళ్ల,జనవరి19(నినాదం న్యూస్):-** చేవెళ్ల మండల పరిధి దేవునిఎర్రవల్లి గ్రామంలో ఎంపీ ల్యాడ్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం మాజీ సర్పంచ్, హైదరాబాద్ బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సామ మాణిక్యరెడ్డి మాట్లాడుతూ... దేవునిఎర్రవల్లి గ్రామంలో 100 శాతం సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామన్నారు. సీసీ రోడ్డుకు నిధులు కేటాయించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ ప్రభాకర్, గ్రామస్తులు ఎదిరె శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను, కలిసిన భీమ్ భరత్



**చేవెళ్ల జనవరి19(నినాదం న్యూస్):-** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నేపథ్యంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ధి చేకూరేలా చూడాలని, అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ గణపురం ప్రసాద్ బలలింగం యాదయ్య,రాజు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి సన్మానం



**చేవెళ్ల జనవరి 19 (నినాదం న్యూస్):** ఇటీవల రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పామేన జ్యోతి భీమ్ భరత్ ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని అజీజ్ నగర్ లోని వారి స్వగృహం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సైన్యం ఎం డీ పాషా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికీ పూల బొకే అందజేసి శాలవతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ గణపురం ప్రసాద్ ,బలలింగం ,యాదయ్య,రాజు మరియు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.